ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు, ఆర్టీసి సమ్మె గురించి ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

2. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికుల సమ్మె రెండవ రోజు కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా బస్సు సర్వీసులను పునరిద్ధరించామని ఆర్టీసి తెలిపింది.

3. ఆర్టీసి కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

4. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న కొన్ని వార్తా కథనాలను పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది.

**CABINET MEETING:**

హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, ఆర్టీసి కార్మికుల సమ్మెతో పాటు వారిని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపా ప్రధానంగా చర్చిస్తున్నారు. అలాగే ఎంపిటిసీ, జడ్పిటిసి ఎన్నికలు, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు, సాగునీటి ప్రాజెక్టులు, గవర్నర్ కోటా

ఎమ్మెల్సీల నియామకం వంటి అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. వీటితో పాటు ఫిట్ మెంట్, పెండింగ్ లో ఉన్న డీఏ ను, యాసంగి వరి మొక్కజొన్న కోనుగోళ్లపై సమీక్షలు నిర్వహిస్తున్నారు.

**DESK**

**STRIKE:**

ఆర్టీసి కార్మికుల సమ్మె రెండవ రోజు కూడా కొనసాగుతూ రాష్ట్ర వ్యాప్తంగా రవాణ సేవలను స్తంభింపజేసింది. అంతర్ రాష్ట్ర బస్సులు, ఇతర వాహనాలు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధార పడవలసి వస్తోంది. కామారెడ్డిలో పోలీసులు నిరసన టెంట్లను తొలగించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివిధ డిపోల వద్ద భారీ బలగాలను మోహరించారు. సికింద్రాబాద్ లో జరిగిన నిరసనలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ పాల్గొని కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లోను ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 శాతం సేవలు సాఫీగా సాగుతున్నాయని ఆర్టీసి యాజమాన్యం పేర్కొంది. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు పునరుద్దరించబడతాయని, సమ్మె ప్రభావం తగ్గుతోందని అధికారులు వెల్లడించారు.

**DESK**

**<u>KISHAN :</u>**

ఆర్టీసి కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని రెండేళ్లు గడిచిన నెరవేర్చలేదని గుర్తు చేశారు. ఆర్టీసి కార్మికుల సమ్మెకు బీజేపీ తమ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల కార్మికుల బాధ్యతలు పెరిగినప్పటికీ వారి సంక్షేమాన్ని మాత్రం ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. వీటితో పాటు జీహెచ్ఎంసీ ఎదుర్కొంటున్న తీవ్ర నిధుల కొరతపై ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేక భూ సేకరణ, రోడ్ల విస్తరణ, డ్రైనేజి పనులు నిలిచి పోయాయని

పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జీహెచ్ఎంసీకి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని, ఆర్టీసి సమ్మెను పరిష్కరించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

డెస్క్

**శ్రీధర్ బాబు**

సిద్దిపేట జిల్లాలోని, తునికి బొల్లారం టిజిఐఐసి ఇండస్ట్రియల్ పార్కులో గల ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బేకర్ హ్యూస్ ఎక్స్ క్లూజివ్ లీన్ మ్యానిఫాక్చరింగ్ ఫెసిలిటిని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. సుమారు 7 వేల 6 వందల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ 120 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న బేకర్ హ్యూస్ సంస్థకు సంబంధించిన పరిశ్రమలు, శక్తి సాంకేతికత విభాగంలో అత్యంత సమర్ధవంతమైన ఉత్పత్తులను తయారు చేస్తుంది. దీని ద్వారా 230 మందికి ఉన్నత నైపుణ్యం కలిగిన ఉపాధి లభించడంతో పాటు గ్లోబల్ మ్యానిఫాక్చరింగ్ రంగంలో మేడిన్ ఇన్ తెలంగాణ బ్రాండ్ ను మరింత బలోపేతం చేస్తుంది.

desk

**PONGULETI:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, లంక మల్లారం గ్రామంలో 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించిన టీటీఆర్జేసీ బాలికల డార్మెటరీ హాల్ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు ప్రారంభించారు. అలాగే కోటి రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు కూడా మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**బైట్ ... పొంగులేటి**

ఏటీసి కేంద్రాల ఏర్పాటు కోసం తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు 65 కోట్లను ఖర్చు పెడుతోందని మంత్రి అన్నారు.

**PTC/B.KGM**

**FACT CHECK:**

పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న కొన్ని వార్తా కథనాలను పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏది పరిశీలనలో లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇటువంటి వార్తలు ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఉద్దేశించినవని పేర్కొంది. గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగని ఏకైక దేశం భారతదేశమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**ములుగు - పోషణ పక్వాడ**

8 వ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీ నుండి 23 వరకు ములుగు జిల్లాలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

బైట్ ... ప్రేమలత

పిటిసి, ములుగు

**పోషణ్ పఖ్వాడా బైట్**

మహిళలు, పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే పోషణ్ పఖ్వాడా ముఖ్య ఉద్దేశ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి మండల మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ లింగంపల్లి మమత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... మమత

పిటిసి, సిరిసిల్ల

**BHAGIRATHA:**

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఈరోజు నిర్వహించిన సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల్లో మంత్రులు పొన్నం ప్రభాకరం, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సగర సామాజిక వర్గం కేవలం డిమాండ్లకే పరిమితం కాకుండా ఆచరణాత్మక పురోగతిపై దృష్టి సారించాలని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

**DESK**

**NALGONDA:**

కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి భారతావనిని సస్యశ్యామలం చేసిన మహనీయుడు మహర్షి భగీరథ అని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

PTC, NLG

**BHAGIRATHA:**

భగీరథ మహర్షి యువతకు స్ఫూర్తిదాయకుడని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో భగీరథ మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... భగీరథ మహర్షి పట్టుదల, సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

భగీరథ మహర్షి జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.

మెదక్ జిల్లా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**PTC, MBNR, MDK, NGKRNL, RS**

**TALASANI:**

కాళేశ్వరం కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి ఎదురుదెబ్బ అని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రాజెక్ట్ వ్యయంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఇటీవల జరిగిన మౌళిక సదుపాయాల వైఫల్యమైన SLBC కుంగుబాటును ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

DESK

**KALESHWARAM:**

కాళేశ్వరం కమిషన్ పై నిన్న హైకోర్టు ఇచ్చిన తీర్పును చూసి బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకోవడాన్ని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఈ తీర్పు అవినీతి, ఆరోపణల నుండి వారికి లభించిన క్లీన్ చిట్ కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, ప్రాజెక్టుల పేరుతో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని దివాళ తీయించిందని ఆరోపించారు.

డెస్క్

**WARANGAL:**

తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సూచనల మేరకు తహసీల్దార్లు మాన్యువల్ కూపన్ల ద్వారా ఇసుక అనుమతులు ఇవ్వరాదని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. ఈరోజు జిల్లాలో ఇసుక సరఫరాపై అధికారులతో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు లేని కారణంగా పక్క జిల్లాల ఇసుక యార్డుల నుంచి టీజీఎంఐవీ పోర్టల్ ద్వారా “మన ఇసుక వాహనం” సేవతో ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు టన్నుకు 900 రూపాయలు, వాణిజ్య అవసరాలకు 1,300 చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు.

**PONGULETI:**

State Revenue and Housing Minister Ponguleti Srinivas Reddy inaugurated a ₹2.7crore girls' dormitory hall at TTRJC in Lanka Mallaram village, Bhadradri Kothagudem district today. During the event, the Minister emphasized the government's commitment to prioritizing education, health, and rural development. He stated that the government aims to develop public and residential schools on par with private institutions, ensuring underprivileged children receive quality education. (Byte: Srinivas Reddy) Further more, the state is investing ₹65 crores per constituency to establish skill development centers. He also laid the foundation for a ₹1 crore approach BT road connecting the main road to the school.**PTC/B.KGM 9**

**WARANGAL:**

Warangal District Collector Dr. Satya Sharada instructed Tahsildars to stopissuing manual sand coupons following Telangana State Mineral Development Corporation guidelines. During a meeting on district sand supply, she explainedthat since Warangal lacks sand reaches, residents must use the TGMIV portal’s"Mana Isuka Vahanam" service to book online from neighboring districts. Sand is priced at ₹900 per ton for Indiramma houses and ₹1,300 forcommercial use. Additionally, the Collector ordered officials to establish adedicated sand bazaar in Katriyala village of Vardhannapet mandal to streamline local distribution. PTC/WGL 9

**KALESHWARAM:**

Bhongir MP Chamala Kiran Kumar Reddy criticized BRS leaders for celebratingyesterday’s High Court ruling on the Kaleshwaram Commission, clarifying that itwas not a clean chit regarding corruption. He accused the KCR family of misleadingthe public and bankrupting the state through project-related debts.Highlighting the structural failure at Medigadda, he questioned why BRSneglected Congress-era projects in Southern Telangana. Reddy asserted that thegovernment is consulting legal experts to take action against those responsiblefor irregularities, emphasizing that the fight for accountability continuesdespite BRS and BJP's alleged political dramas. DESK 9

**BHARIRATHA:**

Ministers Ponnam Prabhakar and Vakiti Srihari participated the SagaraBhagiratha Maharshi birth anniversary celebrations in 2026 at Ravindra Bharathitoday. In this

celebrations MP Eatala Rajender and BC community leaders alsojoined. Minister Ponnam Prabhakar urged the Sagara community to focus onpractical progress rather than just demands, promising a meeting with thePrincipal Secretary to resolve their issues. He highlighted the government'scommitment to implementing 42% reservations for weaker sections based on therecent caste survey. Encouraging the community toward higher education andeconomic growth, he assured full governmental support for their political andsocial advancement. DESK 10

**SRIDHARBABU:**

State IT and Industries Minister Duddilla Sridhar Babuinaugurated the "Exclusive Lean Manufacturing Facility for BakerHughes" at the Azad Center of Excellence in the Tuniki Bollaram TGIICIndustrial Park, Siddipet district today. Spanning 7,600 square meters, thisunit will produce high-precision products for the Industrial and EnergyTechnology division of Baker Hughes, a global energy giant operating in 120countries. The facility is set to provide high-skilled employment to 230individuals, further strengthening the "Made in Telangana" brand inthe global manufacturing sector. This partnership underscores the state'sgrowing prominence as a hub for advanced industrial technology and digitalenergy solution. DESK 10

**KISHAN:**

Union Minister Kishan Reddy urged the Telangana government to addressthe long-pending demands of RTC workers, noting that promises made duringelections to recognize them as government employees remain unfulfilled evenafter two years. He also said that theBJP was fully supporting the RTC workers' strike. He highlighted that while thefree bus scheme has increased worker responsibilities, their welfare is beingneglected. Additionally, he expressed concern over GHMC's severe fund crunch,which has halted critical land acquisition, road widening, and draindevelopmental works. Reddy demanded that Chief Minister Revanth Reddyimmediately allocate necessary budgets to GHMC and resolve the RTC strike toprevent public inconvenience. DESK 10

**NALGONDA:**

Nalgonda District Collector B. Chandrashekhar paid rich tributes to MaharshiBhagiratha on his birth anniversary at the District Collectorate. He describedthe sage as a symbol of relentless determination who brought the Ganges toearth. The Collector emphasized that Bhagiratha's life serves as an

inspirationfor future generations, proving that any goal can be achieved through courageand persistence despite facing numerous obstacles. PTC/NLG 6

**TALASANI:**

Former Minister and BRS leader Talasani Srinivas Yadav termed the High Court'sruling on the Kaleshwaram case a significant setback for the government. Heaccused the Congress of spreading misinformation regarding the project's costsand ignoring recent infrastructure failures like the SLBC collapse. Yadavcriticized Chief Minister Revanth Reddy for failing to fulfill electionpromises, such as merging RTC workers into the government, and condemned thealleged harassment of workers. He asserted that the Kaleshwaram projectrevolutionized Telangana's agriculture, urging the government to prioritizegovernance over political vendettas and irresponsible administration. DESK 9

**MANN KIBAAT:**

Prime Minister Narendra Modi will share his thoughts with thepeople of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at11 AM on last Sunday of this month. It will be the 133rd episode of the monthlyradio programme. The programme will bebroadcast across the entire Akashvani and Doordarshan network, the AIR Newswebsite, and the Newsonair mobile app. It will also be live-streamed on theYouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Informationand Broadcasting. Akashvani will broadcast the programme in regional languagesimmediately after the Hindi broadcast. NSD 9

**FACT CHECK:**

The Ministry of Petroleum and Natural Gas has refuted some newsreports suggesting a possible hike in petrol and diesel prices. The Ministryhas clarified that there is no such proposal under consideration by theGovernment. It added that such news items are designed to create fear and panicamongst the citizens and are mischievous and misleading. The Ministryhighlighted that India is the only country where petrol and diesel prices haven’tincreased in the last 4 years. It noted that the central government and OilPSUs have taken relentless steps in order to insulate the citizens from steepincreases in international prices.NSD 8